## గవర్నర్‌ను కలిసిన మైనార్టీ కమీషన్ ఛైర్మన్ సభ్యులు

**పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బిష్వభూషణ్ హరిచందన్‌ను రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహమ్మద్‌ఖాన్, సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టీ కమీషన్ ఛైర్మన్‌గా నియమించబడిన డాక్టక్ ఇక్బాల్, కమిటి సభ్యులు మైనార్టీ కమీషన్‌కు వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి కమిషన్ కృషి చేయాలని గవర్నర్ ఆదేశించారు. గవర్నర్‌ను కలిసినవారిలో మైనార్టీ కమిషన్ వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎ.జాషువా డానియెల్, సభ్యులు షేక్ సైఫుల్లా, జితేందర్జిత్ సింగ్, సయ్యద్ హిదయతుల్లా తదితరులున్నారు.



## ప్రాంగణ ఎంపికల్లో 17మందికి ఉద్యోగాలు

**పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** చెన్నైకి చెందిన విడార్ట్ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ కంపెనీ చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 17మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి తెలిపారు. కంపెనీ హెచ్‌ఆర్ సుమతి విద్యార్థులకు గ్రూపు డిస్కర్షన్, టెక్నికల్ రౌండ్స్, హెచ్‌ఆర్ రౌండ్లు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. కళాశాలలోని 112మంది ప్రాంగణ ఎంపకిల్లో పాల్గొనగా 17మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని చౌదరి చెప్పారు. కళాశాల డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ గుంటుపల్లి అనూరాధ, అధ్యాపకులు ఉద్యోగం సాధించిన సిఎస్‌ఈ, ఈసీఈ, ఈఈఈ విద్యార్థులను అభినందించారు.



## రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

**- తెనాలి డియస్పీ స్రవంతిరాయ్**

**పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** రికార్డులను పక్కాగా నిర్వహించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తెనాలి డియస్పీ స్రవంతిరాయ్ ఆదేశించారు. పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆమె సందర్శించి రికార్డులను పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పొన్నూరు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. స్టేషన్‌కు వివిధ సమస్యలపై వచ్చే బాధితుల పట్ల స్నేహపూర్వకంగా మెలిగి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుక కృషి చేయాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు మంచి భావన కలిగే విధంగా చూడాలన్నారు. వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, వాటి పురోగతి గురించి వాకబు చేశారు. అర్బన్ సిఐ మాగంటి బాబి డియస్పీ స్రవంతిరాయ్‌కి కేసులకు సంబంధించిన పురోగతి, చార్జ్‌షీటు వివరాలు, సిబ్బంది వారి విధులు తదితరాలను వివరించారు. డియస్పీ స్రవంతిరాయ్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై షేక్ హాసీం, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు మంత్రి నాగార్జున అమృతలూరు రాక

**అమృతలూరు, డిసెంబరు 29, ప్రభాతవార్తః** రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ఈనెల 30న అమృతలూరు రానున్నారని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అమృతలూరు నుంచి పాంచాళవరం వెళ్ళే రోడ్‌లోని ఆర్యవైశ్యకలా ్యణమండపంలో ఉదయం 10.30 గంటలకు ప్రత్యేక సమావేశం ఏరా ్పటు చేశారనా ్నరు. మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కొత్తగా నియమించబడిన సచివాలయ కన్వీనర్లు సమావేశానికి తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.



## జగనన్న గోరుముద్ద పథకం పనితీరుపు పరిశీలన

**కర్లపాలెం,డిసెంబర్29,ప్రభాతవార్త :** కర్లపాలెం మండలం పేరలి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల్లో అమలు జరుగుతున్న జగనన్న గోరుముద్ద పదకం పనితీరును కర్లపాలెం మండల ఎంపిపి యారం వనజ ఎంపిడివో ఎలిషాబాబుతో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ అన్ని ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు ఫౌష్టికా హారాన్ని సక్రమంగా అందజేయా లని జగనన్న గోరుముద్ద పదకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నా రు. విద్యాభివృద్ధి కోసం సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పదకాలు ప్రపంచానికే అదర్శంగా నిలిచిపోయాయన్నారు,పాఠశాల్లో అందజేస్తున్న జగనన్న గోరుముద్ద పదకం పనితీరును విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల అదాము,మండల వైసిపి ఎస్సీ సెల్ కన్వీనర్ యారం ఇస్సాక్,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీలు ప్రారంభం

**గుంటూరు స్పోర్ట్ ్స, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** పోటీల్లో పాల్గొనడం వలన క్రీడాకారిణి ప్రతిభను గుర్తించవచ్చని శాప్ టెన్నిస్ కన్వీనర్ ఎస్.దుర్గాకుమార్ అన్నారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో స్థానిక బి.ఆర్.స్టేడియంలో గురువారం జరిగిన జిల్లా సబ్ జూనియర్ అథె ్లటిక్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి 100క్రీడాకారులు పాల్గొన్నారని అండర్-10,12,14 విభాగాల్లో 60మీ,100మీ,600మీ,షాట్‌పుట్,స్టాండింగ్ బోర్డు జంప్ క్రీడాకారులు పోటీ పడా ్డరని తెలిపారు.సభలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో ప్రతినెలా క్రీడా పోటీలు నిర్వహించి చిన్నారుల్లో పోటీతత్వాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు.రాబోవు సంవత్సరాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పోటీలు నిర్వహించడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున ్నట్లు తెలిపారు.అనంతరం ముఖ్యఅతిధి పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.కార్యక్రమంలో శాప్ అథ్లెటిక్ కోచ్‌లు ఎస్.శివారెడ్డి,కె.రాణి,నాని,అశోక్,వి.శరత్‌బాబులు పాల్గొన్నారు.

## పథకాలను అర్హులకు చేర్చే బాధ్యత వాలంటీర్లు సచివాలయ సిబ్బందిదే

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** పాలనను ప్రజలకు చేరువ చేయాలనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని, సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. స్థానిక వెంకటసీతారామ కళ్యాణ మండపంలో గురువారం గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి అర్హులందరికీ ప్రభుత పథకాలు అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందో ఆ లక్ష్యాన్ని నెరవేర్చేవిధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు వారి యొక్క విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు. విద్య ద్వారా సమాజంలో అసమానతలు తొలగించవచ్చనే ఉద్దేశంతోనే నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి, ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు అవసరమైన వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, సంపను ్నలకు మేలు జరిగే విధంగా చూశారన్నారు. ప్రతి పిల్లవాడు చదువుకోవాలనే ఉద్దేశంతోనే అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టడంతోపాటు, జగనన్న విద్యా దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం పెన్షన్లను అర్హులకు అందించాలనే ఉద్దేశంతోనే రీ వెరిఫికేషన్ చేస్తుందన్నారు. అర్హులు ఎవ్వరికీ అన్యాయం జరగదన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పెన్షన్లను విచారణ చేసి ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి భవనం పద్మలీల, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, జడ్పీటీసీ కర్లపూడి రమేష్, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), కుర్రా పాములు, లంకపోతు పిచ్చిరెడ్డి, కందుల వెంకటసుబ్బారావు, మల్లెల రాజు, ఎంపిటిసి నాగరాజు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## కందుకూరు దుర్ఘటన చాలా బాధాకరం

**-కందుకూరు దుర్ఘటన పై వైసిపి శవరాజకీయాలు చేయడం సరికాదు**

**బాపట్ల,డిసెంబర్29,ప్రభాతవార్త :** కందుకూరు దుర్ఘటన చాలా బాధాకరం,మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కందుకూరు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు గురువారం నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసిన టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనలో ప్రమాదవశాత్తు తొక్కిసలాట జరిగి 8 మంది మృతి చెందారన్నారు.మృతులందరికి బాపట్ల నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఘన నివాళులు అర్పించటం జరిగిందన్నారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. వైసిపి పార్టీ శవరాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. జగన్ పాదయాత్రల సమయంలో ఇటువంటి ఘటనలు చాలా జరిగాయన్నారు. జగన్ ఆయన తల్లి విజయమ్మ పాద్రయాత్ర,బహిరంగ సభలో మొతంగా 8 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.అదే విధంగా వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా వైజాగ్ విషవాయువు ఘటన,అన్నమయ్య డ్యామ్ ఘటన,కచ ్చలూరి బోట్ ప్రమాదం జరిగినప్పుడు టిడిపి పార్టీ హుందాగా వ్యవహారించిందన్నారు. వైసిపి ప్రతిపక్షలో ఉన్నప్పుడు పాద యాత్రలకు,సభలకు అధికార టిడిపి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి సహాకరించిందన్నారు. కాని నేడు చంద్రబాబు సభలకు స్వచ్ఛందంగా భారీ గా ప్రజలు తరలి వస్తుంటే సరైన బందోబస్తు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం,పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. అందుకే నిన్నటి ఘటన జరిగిందన్నారు.మృతుల కుటుంబాలకు బాపట్ల తెలుగుదేశం పార్టీ తరుపున ప్రగాడ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్‌బాబు,గోలపల శ్రీనివాసరావు,ముక్కామల శివ,వడ్లమూడి వెంకటేశ్వర్లు,భీమా లీలాకృష్ణ,మందపాటి అంద్రేయ,పల్లం సరోజిని,విన్నకోట వీరయ్యానాయుడు,అ బ్రార్,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు స్వాభిమానం,సాధికారతలతో ఎదగాలి

**--రోటరీ క్లబ్ రీజియన్ ఛైర్మన్ కె.శ్రీధర్‌బాబు**

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలు కాలానుగుణంగా ఆత్మవిశ్వాసం,ఆర్థిక ప్రగతి అనే రెండు అంశాలతో సామాజిక ఎదుగుదల ద్వారా దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని రోటరీ క్లబ్ జిల్లా రీజియన్ ఛైర్మన్ కె.శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక కాకానిరోడ్డు వాసవీ కాంప్లెక్స్ ప్రక్క సిటీ మార్కెట్ కాంప్లెక్స్ ఆవరణలో ప్రగతి నారీ శక్తి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ దానికి అనుబంధంగా ఆర్గానిక్ ఉత్పతు ్తల అమ్మకాల కేంద్రం వైష్ణవి ఎంటర్‌ప్రైజెస్ లను కె.శ్రీధర్‌బాబు,తాడేపల్లి రాజ,గృహ అధినేత రత్నప్రదీప్‌లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రగతి నారీ శక్తి,వైష్ణవి ఎంటర్‌ప్రైజెస్ ఫౌండర్ ఛైర్మన్ పొట్లూరి దేవి మాట్లాడుతూ గత రెండున్నర దశాబ్దాలుగా మహిళా జాగృతి కార్యక్రమాలుఏర్పాటు చేయడంతో పాటు వారి కాళ్ళపై వాళ్ళు అధికంగా నిలబడే లాగా స్వయం సహాయ గ్రూపుల ద్వారా వృత్తి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు,నారీ శక్తి గౌరవాధ్యక్షురాలు రాచకొండ రాజకుమారి,ముస్లీం ఐక్యవేదిక జనాబ్ రహమాన్,చైతన్యం శ్రీనివాస్,నేహ టెక్ ్సటైల్స్ కుసుమ,టి.మల్లిక,పి.వైష్ణవి,పి.సింధు,వాణి,మునెమ్మ,సమర్థని,జయలక్ష్మి, సౌజన్య,సీత, పూలవతి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక రుగ్మతలకు మూలం మూఢత్వం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**

దేశంలో నెలకొన్న అనేక సామాజిక రుగ్మతలకు మూలం మూఢత్వమని,కరోనా వైరస్‌కంటే ఇది ప్రమాదకారి అని అవగాహన సంస్థ మూఢనమ్మకాల పెరుగుదలపై జరిగిన చర్చా కార్యక్రమంలో వక్తలు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక నాయకుడు సిహెచ్ చలమారెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా వైరస్‌ను నియంత్రించేందుకు అభివృద్ధి చెందిన దేశాలకు ధీటుగా మనమే వ్యాక్సిన్ తయారు చేసుకున్నామని అంతటి సామర్థ్యాన్ని సాధించినా అంతేస్థాయిలో మూఢ విశ్వాసాల వరదలో కొట్టుకు పోతున్నామన్నారు.కరోనా సమయంలో ఆవు మలమూత్రాలే సర్వరోగ నివారిణి అన్నంతగా ప్రచారం చేశారన్నారు.ప్రముఖ హేతువాది చంద్రశేఖర్ మాట్లాడుతూ మనుషుల మధ్యదూరాన్ని తగ్గించటంలో సౌకర్యాలు కల్పించటంలో విశ్వరహస్యాలు ఛేధించడంలో శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో పురోగతి సాధించిందన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ శాస్త్ర,సాంకేతిక రంగాల్లో సాధించిన,సాధిస్తున్న ప్రగతివేదికల మీద మూఢత్వాన్ని పెంచి పోషించటమే అత్యంత భాదాకరమన్నారు.2022లో ఇలాంటి దోరణులు,సంఘటనలు చోటుచేసుకోవడం విచారకరమన్నారు.చర్చలో సాయిరామ్,మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.




## ఎస్ఆర్ఎం ను సందర్శించిన మలేషియా విద్యార్థులు

**మంగళగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** మలేషియాలోని యూనివర్సిటీ ఆఫ్ టెకో ్నలోగి పెట్రోనాసికి చెందిన 20మంది విద్యార్థులతోపాటు పలువురు ప్రొఫెసర్లు మంగళ,బుధవారాల్లో ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీని సందర్శించారు.విదేశీ విద్యార్థులకు ఇమ్మెర్షన్ ప్రోగ్రామ్ కింద భారతీయ వారసత్వం,కళల్ని వివరించేందుకు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏడాది కిందట "ఆదిగ్యాన్" వెబ్‌సైట్‌ను ప్రారంభించింది.ఇందవులో భాగంగా వారం రోజులపాటు మలేషియా విద్యారు ్థలు డేటా ఎనాలసిస్, సమాజ్‌సేవ, డిజిటల్ మార్కెటింగ్ కోర్సుల్లో శిక్షణ పొందారు.అంతేకాకుండా భారతీయ వారసత్వం, సంప్రదాచయ పద్ధతులు,లలిత కళల గురించి తెల్సుకున్నారు.విజయవాడ,కొ ండపల్లి,మంగళగిరి ప్రాంతాల్లో పర్యటించి ధ్యానబుద్ధ ప్రాజెక్టు,ప్రకాశం బ్యారేజి,కొండపల్లి కోటలను సందర్శించారు.ఎస్ఆర్ఎం యూనివరి ్సటికి చెందిన విద్యార్థులతో సమావేశమై విద్యాబోధన,పరిశోధనాంశాల్లో మెళకువలను తెలుసుకున్నారు.వరి ్సటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్‌కుమార్ ఆరోరా,రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్,ఇంటర్నేషనల్ రిలేషన్స్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ నాగశ్వేత తదితరులు మలేషియా విద్యార్థులకు సమగ్ర వివరాలను వెల్లడించారు.



## కెఎల్ వర్సిటీలో ఘనంగా యువజనోత్సవాలు

**తాడేపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో స్వామి వివేకానంద 160వ జన్మదినోత్సవాన్ని అడ్వాన్ ్సమెంట్ టూరిజం అండ్ కల్చరల్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కె.శారదాదేవి ఐఏఎస్, వాణిమోహన్ ల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.స్టేట్ యూత్ ఫెస్టివల్ రాష్ట్రప్రభుత్వం తరపున జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.కార్యక్రమాలు గురువారం నుండి మూడురోజులపాటు ఆట పాటలతో జరుగుతాయన్నారు.కెఎల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జగన్నాధరావు,ఏ.జగదీష్,డాక్టర్ హెరు ్బల్లాఖాన్,ఎస్వీడిఎస్ రామకృష్ణ,తదితరులు పాల్గొని కార ్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సచివాలయాల ద్వారా అందించే సేవలు పారదర్శకంగా ఉండాలి

**బాపట్లరూరల్,డిసెంబర్29,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సచివాలయాల వ్యవస్థలో వాటి ద్వారా అందిస్తున్న సేవలు పారదర్శకంగా ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి.జేవిజే రామారావు సూచించారు. మండల పరిదిలోని ఈస్ట్ బాపట్ల పంచాయితి గ్రామ సచివాలయాన్ని,నందిరోజుతోట ఎంపిపిఎస్ పాఠశాలను గురువారం డిఈవో అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందిచంటం జరుగుతుందన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేప పథకాలను నేరుగా లబ్ధిదారుని ఇంటి వద్దకు అందించెందుకు సచివాలయ వ్యవస్థ దోహదపడుతుందన్నారు.అటువంటి సచివాలయ వ్యవస్థలో విదులు నిర్వహించే సిబ్బ ంది అంకిత భావంతో పనిచేయాలన్నారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించి రికార్టులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.నందిరోజుతోట గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలను పరిశీలించి ఉపాద్యాయుల హాజరు పట్టిని,విద్యార్థుల విద్యాభ్యాసం,మధ్యాన భోజనాన్నిపరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అదే విధంగా విద్యర్థులకు ప్రభుత ్వం అలోచన విధానానికి అనుగుణంగా మంచి ఫౌష్టికాహార భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డివిజన్ పంచాయితి అదికారి పులి. శరత్‌బాబు, పంచాయితి కార్యదర్శి పల్నాటి శ్రీరాములు,సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.



## అమెరికా బాంబ్ సైక్లోన్ భీభత్సానికి ఆదేశ నిర్లక్ష్యమే కారణం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**

పర్యావరణ పరిరక్షణ బాధ్యతను సంపన్న దేశాలు వర్ధమాన దేశాలపైకి నెట్టేసి తమ బాధ్యత లేదని తప్పించుకోజూస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అమెరికాను కుదిపేస్తున్న బాంబ్ సైక్లోన్ కల్లోలమే ప్రత్యక్ష నిదర్శనమని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.ప్రకృతి విపత్తులు స్వయంకృతం అంశంపై జరిగిన చర్చలో అమెరికా మంచుతుఫానుపైపాల్గొన్న వారు మాటా ్లడారు.చర్చలో పర్యావరణ ప్రచారకులు నారపరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ,భూతాపం వంటి అంశాలపై అంతర్జాతీయ సదస్సులు నిర్వహించి తీర్మానాలు ఆమెదించే సంపన్న దేశాలు పర్యావరణ పరిరక్షణ పై వీసమెత్తు శ్రద్ధ చూపకపోవడం వలనే ఈ తుఫానులు,వాతావరణ ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.చర్చలో పర్యావరణ ఉద్యమనేత అచ్యుత ఇందుశేఖర్,విద్యావేత్త రవిబాబు,వాణిజ్యవేత్త ఆర్ వెంకటరత్నం,మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

## హరికథా గాన కళాత్రిమూర్తుల ఆరాధనోత్సవాలు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** స్థానిక బ్రాడీపేటలోని ఓంకారక్షేత్రం వేదికగా కోటా హరికథా గాన కళాపీఠం వారిచే గురువారం నుండి మూడు రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం 5నుండి 9గంటల వరకు హరికథా గాన కళాత్రిమూర్తులు కథక వాచస్పతి బ్రహ్మశ్రీ పరిమి సుబ్రహ్మణ్య శర్మ భాగవతులు,హరికథా పితామహ బ్రహ్మశ్రీ అజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసు భాగవతులు, కవికథకరత్న పెది ్దంటి సూర్యనారాయణ వీక్షితాఃదాసు భాగవతుల ఆరాధనోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం 5గంటలకు జ్యోతి ప్రజ ్వలన సంస్థ అధ్యక్షులచే ప్రసంగంలో హరికథాగానా త్రిమూర్తుల సేవలను వివరించారు.కళాకారులచే బృందగానం అనంతరం హరికథా సు స్వర గాయకులు బ్రహ్మశ్రీ కూచిభట్ల రమణశర్మ భాగవతుల హరికథాగానం,7గంటలకు భక్తిభావ సంపన్నులు అనే అంశంపై కోట శ్రీరామచంద్రమూర్తి భాగవతులు హరికథా గానం చేసి భక్తులకు ఆనంద పరవశులను చేశారు.కథాంశంలో మొదటిగా శ్రీభక్తపోతన అనే అంశం,రెండోది సాయిబాబా చరిత్రపై కథాంశాలు జరిగాయి.వీరికి మృదంగంపై నగధరరావు,వయోలిన్‌పై కుటుంబరావు వాయిద్య సహకారం అందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శుక్రవారం ప్రత్యేకంగా కథాగాన కోవిద,అంతర్జాతీయ కథకులు కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత,ఏఐఆర్ కళాకారులు బ్రహ్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి భాగవతులు హరికథా గానం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఆలయ పాలకమండలం కార్యదర్శి ఎన్.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## తక్కెళ్ళపాడు జెడ్పి స్కూల్లో ట్యాబులు పంపిణీ

**గుంటూరు విద్య, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** తక్కెళ్ళపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు పి.శ్రీనివాసరావు ,జెడ్పిటిసి బొల్లా జ్యోతి చేతుల మీదుగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.ఎం.శ్రీని వాసరెడ్డి అందచేయించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు అందజేస్తున్న ట్యాబులను సద్వినియోగం చేసుకొని మరింతగా విద్యాభివృద్ధి గావించాలని వక ్తలు సూచించారు.కార్యక్రమంలో గ్రామస్థులు,మండల విద్యాశాఖాధికారి తదితరులు పాల్గొన్నారు.



**--విద్యార్థుల ప్రతిభ**

ఇటీవల నారాకోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన ఎస్.జి.ఎఫ్ జిల్లా హ్యాండ్‌బాల్ సెలక్షన్ పోటీల్లో ఎస్.నందినీ,డి.జగదీష్‌లు అండర్-14లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆయా విద్యార్థులకు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.ఎం.శ్రీనివాసరెడ్డి,ఫిజికల్ ఎడు ్యకేషన్ డైరెక్టర్ కె.అశోక్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉచిత ట్యాబ్‌లు అందజేత

**రాజుపాలెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనుపాలెం, కోటనెమలిపురి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పిల్లలకు అందించే విలువైన ఆస్తి చదువేనని అన్నారు. చదువుతో కుటుంబ పరిస్థితులలో సమాజంలో మార్పు వస్తున్నారన్నారు. ఒక ఊరు అభివృద్ధి చెందాలంటే చదువుకున్న వారు ఎక్కువగా ఉండాలన్నారు. సాంకేతిక నైపుణ్యాలను ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందించాలనే గొప్ప లక్ష్యంతో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిన్నారులకు ట్యాబ్‌లను అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి, నాయకులు బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, వేపూరి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి, అంచుల రామాంజనేయులు, కె.వెంకయ్యమ్మ, అశోక్, నాగిరెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లదే కీలకపాత్ర

**క్రోసూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లదే కీలకపాత్ర అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గురువారం క్రోసూరులో వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాలన్నారు. మంచి జరిగితేనే తమను ఆదరించాలని సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధైర్యంగా చెప్పడం ప్రభుత్వ సేవలకు నిదర్శనమన్నారు. ఎంతో నమ్మకంతో వాలంటీర్, సచివాలయ వ్యవస్థను సిఎం జగన్ ఏర్పాటు చేశారని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జరుగుతున్న మంచిని అందరికి వివరించాలన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా కోట్లాది మంది సంతోషంగా జీవిస్తున్నారని తెలిపారు. అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దేనన్నారు. పెదకూరపాడును సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్‌లో కలవడంతో వంద కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. బెల్లంకొండ డబల్ లైన్ రోడ్డుకు రూ.148.95 కోట్లు మంజూరయ్యాయన్నారు. మాదిపాడు వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే సిఎం జగన్ శంఖుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ విద్యార్థికి ల్యాప్‌ట్యాప్ అందజేత

**క్రోసూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** చిలకా రాజశేఖర్ అనే ఇంజనీరింగ్ విద్యార్థికి ల్యాప్‌ట్యాప్‌ను మాగులూరి ఫౌండేషన్ గురువారం అందజేసింది. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కిరణ్, ప్రసాద్, కృష్ణారావు, సిద్దయ్య, వాసులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి చేయూతను అందించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామపెద్దలు కొండవీటి శ్రీనివాసరావు, సర్పంచ్ రామయ్య, టి.వెంకటరావు, షేక్.సలాం, ఎం.నారాయణ, వేగుంట రాణి పాల్గొని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు.



# పెరటి తోట పెంపకం ప్రతి ఇంట ఆరోగ్యం

**రాజుపాలెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** పెరటి తోట పెంపకం ప్రతి ఇంట ఆరోగ్యమని పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి అన్నారు. గురువారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామ పరిధిలోని మంత్రి అంబటి రాంబాబు ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలు వారు పరిశీలించారు. భూమిలో 25 రకాల విత్తనాలను చల్లి 45 రోజుల తర్వాత కలియ దున్నడం వలన ప్రధాన పంటకు కావాల్సిన అన్ని రకాల పోషకాలు ఎటువంటి తెగుళ్ల భారిన పడకుండా పంట రైతు అందుకోవచ్చన్నారు. ఇటువంటి విధానంలో ఖర్చులు తగ్గి లాభాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వెంకటరామయ్య సర్పంచ్ వెంకటరమణ ఇంటి వద్ద వేసిన పెరటిని పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు అనంతలక్ష్మి, అంజలి, జ్యోతి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే శంకరరావు, ఎం.పి.లావు

**బెల్లంకొండ, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొననున్నారు. ఉదయం 10 గంటలకు బెల్లంకొండ హైస్కూల్‌లో రూ.92 లక్షలతో నిర్మించిన అదనపు గదులను ప్రారంభిస్తారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరరావుతో పాటు ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొంటారు. అదే విధంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తారు. 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో ఎమ్మెల్యే, ఎం.పి.లు సమావేశం కానున్నారు.

# వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే శంకరరావు సమావేశం

**అచ్చంపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గురువారం సమావేశం నిర్వహించారు. ప్రజా సేవ కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ వ్యవస్థలను తీసుకువచ్చారని ఆయన తెలిపారు. అందరూ సచివాలయ కన్వీనర్లతో కలిసి పని చేయాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడంలో వీరి పాత్ర



చాలా కీలకమన్నారు. ప్రభుత్వానికి - ప్రజలకు మధ్య వారధిలా పని చేయాలన్నారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను కించపరిచే విధంగా మాట్లాడవద్దన్నారు. కోవిడ్ సమయంలో వాలంటీర్లు చేసిన సేవలను ప్రజలు ఎప్పటికి మర్చిపోరన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ ప్రజలకు వాటి వివరాలను మరింత వేగంగా స్పష్టంగా తెలియజేసి వారి దీవెనలు ప్రభుత్వానికి అందే విధంగా చూడాలన్నారు. మూడేళ్ళలో నియోజకవర్గంలో 90 శాతం రోడ్లు బాగు చేశామన్నారు. రూ.23 కోట్లతో ఆసుపత్రులను అభివృద్ధి చేశామన్నారు. బెల్లంకొండ - అమరావతి డబల్ లైన్ నిధులు మంజూరు, కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం వంటి సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వివరించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధం

**నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** కోవిడ్ థర్డ్ వేవ్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్సార్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం కోవిడ్ చికిత్సకు సిద్ధం చేసిన ఏర్పాట్లను ఆయన వైద్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యశాల ఆవరణలో రెండు ఆక్సిజన్ ప్లాంట్లు సిద్ధంగా ఉన్నాయని వీటితో ప్రతి రోజు 400 ఆక్సిజన్ సిలెండర్లను సిద్ధం చేయవచ్చన్నారు. ఆక్సిజన్ సౌకర్యంతో 150 బెడ్‌లను సిద్ధంగా ఉంచామన్నారు. పిపి కిట్స్, శానిటైజర్స్, మాస్కులు అందుబాటులో ఉంచామన్నారు. ఐసియు సిద్ధంగా ఉందన్నారు. వ్యాక్సినేషన్ డోసులను కూడా తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వైద్యుల కొరత లేకుండా సిబ్బందిని సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఒరుగంటి శేషిరెడ్డి, డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ వైద్యశాలలో ఆధునిక ఎఫ్ఎఫ్ఆర్ నూతన టెక్నాలజీ

**నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ వైద్యశాలలో ఆధునిక ఎఫ్ఎఫ్ఆర్ నూతన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి గురువారం తెలియజేశారు. స్థానిక వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ కారసాని మాట్లాడుతూ గుండెకు నిర్వహించే చికిత్సా విధానంలో ఇన్‌ట్రావ్యాక్‌లర్ అల్ట్రాసౌండ్‌తో పాటు ఫ్లాక్షనల్ ఫ్లో రిజర్వును రూ.కోటి వ్యయంతో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. సాధారణంగా గుండె నొప్పి ఉన్న వారికి యాంజియోగ్రామ్ నిర్వహించి బ్లాక్‌లు ఉంటే స్టంట్ వేసి బైపాస్ చేస్తామన్నారు. అయితే ఎఫ్ఎఫ్ఆర్ పరీక్ష నిర్వహించడం వలన అవసరమైనంత వరకే స్టంట్ అమర్చడం, అసలు స్టంటే వేయకుండా మందులు సూచించవచ్చన్నారు. గుండె రక్తనాళంలో పూడిక తీవ్రతను ఖచ్చితంగా అంచనా వేసే అవకాశం ఉంటుందన్నారు. కిడ్నీ వంటి జబ్బులు ఉన్న వారిలోనూ క్షేమంగా స్టంట్‌ను అమర్చవచ్చని డాక్టర్ కె.గోపాలకృష్ణ అత్యంత ఆధునికమైన ఈ విధానాన్ని ప్రారంభించారన్నారు. ఈ విధానంలో సాంబిరెడ్డి, రాజారావు అనే 70 సంవత్సరాల వయస్సు ఉన్నవారికి విజయవంతంగా అవసరమైనంత వరకే స్టంట్‌లు విజయవంతంగా అమర్చడం జరిగిందని డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



# త్రికోటేశ్వరునికి బంగారం, వెండి బహూకరణ

**నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామికి దాతలు బంగారం, వెండి బహూకరించారు. వివరాలను ఆలయ ఈఓ వేమూరి గోపి గురువారం తెలియజేశారు. డాక్టర్ కట్టా రమేష్ - డాక్టర్ చారులత కుమార్తె డాక్టర్ సాయిరమ్య, డాక్టర్ దేవినేని ప్రవీణ్‌లు స్వామివారిని దర్శించుకున్నారు. రూ.6.50 లక్షల విలువ చేసే 100 గ్రాముల బంగారం, కేజీ 250 గ్రాముల వెండి స్వామివారికి అడ్డబొట్టుగా అందించారు. ఈ సందర్భంగా స్వామివారికి అలంకరించి దాతలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. దాతలకు స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో పొన్నపాటి ఈశ్వరరెడ్డి, డాక్టర్ మోహన్‌శేషు, వెంకటేశ్వరరెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.



# జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్‌గా మల్లెల అశోక్

**నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్‌గా మల్లెల అశోక్ నియమితులయ్యారు. గురువారం ఆయన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి అశోక్‌ను అభినందించారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి న్యాయపరంగా సేవలందించేందుకు కృషి చేయాలని సూచించారు. మల్లెల అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలను అప్పగించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు ఆయనకు అనుచరునిగా కొనసాగుతానని ఈ సందర్భంగా మల్లెల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల ఎజ్రా, పంగులూరి విజయ్‌కుమార్, నేలటూరి మురళి తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీల వ్యతిరేక ప్రభుత్వానికి ఓటమి తప్పదు

**నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** మైనార్టీల వ్యతిరేక ప్రభుత్వానికి ఓటమి తప్పదని శాసనమండలి మాజీ ఛైర్మన్ అహ్మద్ షరీఫ్ అన్నారు. గురువారం వరవకట్టలోని ఇబ్రహీం కుటుంబసభ్యులను ఆయన పరామర్శించి విలేకర్లతో ఆయన మాట్లాడారు. షరీఫ్ మాట్లాడుతూ వ్యక్తిగత, రాజకీయ, కక్ష్యలు ఏవీ లేకుండా కేవలం మసీదులో, అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో తమ మాటే నెగ్గాలనే బెదిరింపు ధోరణితో ఇబ్రహీంను హత్య చేశారని విమర్శించారు. అంజుమన్ మసీదు వ్యవహారాల్లో అధికారపార్టీ ఎందుకు జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించారు. మసీదును విశాలంగా నిర్మించాలని టిడిపి కోరుతుందన్నారు. మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల రూ.3.50 కోట్ల నిధులు తెచ్చేందుకు ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. అందుకు వైకాపా ప్రభుత్వం అడ్డు పడిందన్నారు. ఒక్కొక్క షాపు వద్ద భారీగా లంచాలు వసూలు చేసి అడ్డుపడిన వారిని తొలగిస్తు ందన్నారు. తెలుగుదేశంపార్టీ బాధితులకు అండగా నిలస్తుందని షరీఫ్ భరోసా ఇచ్చారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఇబ్రహీం హత్య కేసులో పరోక్షంగా ఉన్నవారిని అరెస్ట్ చేయాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అమీర్‌ఆలీ, మొహిద్దీన్, సైదావలి, ఖలీల్, షరీఫ్, మీరావలి తదితరులు పాల్గొన్నారు.



# డిఎం అండ్ హెచ్‌ఓను కలిసిన ఎమ్మార్పీయస్ నాయకులు

**నకరికల్లు, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎమ్మార్పీయస్ అధ్యక్షులు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో గురువారం డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ శోభారాణిని ఎమ్మార్పీయస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ మర్యాదపూర్వకంగా డిఎం అండ్ హెచ్‌ఓను కలవడం జరిగిందన్నారు. అదే విధంగా వారికి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశామన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. వైద్యులు, సిబ్బంది రోగులను ప్రేమతో ఆదరిస్తేనే ప్రభుత్వ వైద్యశాలల్లో ఆశించిన ఫలితాలు ఉంటాయని ఈ సందర్భంగా చింతిరాల మీరయ్య తెలియజేశారు.

# సంక్షేమాభివృద్ధికి పార్టీ బలం తోడైతే గెలుపు సులువే

ఎమ్మెల్యే బొల్లా

**వినుకొండ, డిసెంబర్29, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం మూడున్నరేళ్ళుగా ప్రజల మేలు కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పొందిన లబ్ధి గురించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లపై ఉందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని బొల్లా కన్వెక్షన్ హాలులో సచివాలయ కన్వీనర్లతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. పట్టణంలో 12 సచివాలయాలకు గాను 36 మంది సచివాలయ కన్వీనర్లు, రూరల్ పరిధిలోని 15 సచివాలయాలకు గాను 45 మంది సచివాలయ కన్వీనర్లను నియమించినట్లు చెప్పారు. వీరంతా వారికి అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాలు ప్రజలకు చేరువ చేయాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. సంక్షేమాభివృద్ధికి పార్టీ బలం తోడైతే రానున్న ఎన్నికల్లో గెలుపు సులువేనన్నారు. నియోజకవర్గ పరిశీలకులు చీరాల మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి వార్డు, గ్రామ సచివాలయానికి ముగ్గురు చొప్పున కన్వీనర్లు ఉంటారని వీరు వారి సచివాలయ పరిధిలో పార్టీ కార్యక్రమాలు చూస్తారన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఇద్దరిని గృహసారథులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వీరు ఆయా క్లస్టర్ పరిధిలో ఉన్న సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కరించే విధంగా సమన్వయంతో పని చేస్తారని తద్వారా ప్రజలకు మరింతగా ప్రభుత్వం సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. సమావేశంలో నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తొక్కిసలాట ఘటన అత్యంత దురదృష్టకరం

మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు

**వినుకొండ, డిసెంబర్29, ప్రభాతవార్త:** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు కందుకూరు పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాట అత్యంత బాధాకరమైన దురదృష్టకర సంఘటన అని అని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో మృతి చెందిన తెదేపా కార్యకర్తలకు పూలమాలలుతో ఘన నివాళులర్పించారు. జీ.వీ మాట్లాడుతూ మృతి చెందిన తెదేపా కార్యకర్తల కుటుంబానికి పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. ఈ ఘటన తెలిసి తీవ్ర మనస్థాపానికి గురైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గొలుసు దొంగ అరెస్టు

**వినుకొండ, డిసెంబర్29, ప్రభాతవార్త:** ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామంలో మహిళ మెడలో బంగారు గొలుసు దొంగిలించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు రూరల్ సీఐ రమేష్ బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారచు. కొండ్రముట్ల జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న నిందితుడుని అదుపులోకి తీసుకొని విచారించగా బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కూకట్లపల్లి గ్రామానికి చెందిన షేక్ నాగూర్‌బాబుగా తెలిసిందన్నారు. నిందితుడు పలు దొంగతనాల్లో సుమారుగా 5లక్షలు విలువ చేసే బంగారం దొంగిలించాడని అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడుని కోర్టుకు హాజరుపర్చనున్నామని చెప్పారు. ఈపూరు ఎస్సై వెంక్రటావు, సిబ్బందిని అభినందించారు.



# 23వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణాలకు శంకుస్థాపన

**వినుకొండ, డిసెంబర్29, ప్రభాతవార్త:** పట్టణంలోని 23వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ ఛైర్మన్ స తీమణి, కౌన్సిలర్ షేక్ దస్తగిరి షకీలా, వార్డు కౌన్సిలర్ షేక్ నన్నేసాలు గురువారం శంకుస్థాపన లు చేశారు. పట్టణంలోని అన్ని వార్డుల పరిధిలో అభివృద్ధి కార్యక్రమా లు శరవేగంగా జరుగుతున్నా యని షకీలా తెలిపారు. అందులో భాగంగానే 23వ వార్డులో సీసీ రోడ్డుకు, సైడు డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు.



# విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

**రొంపిచర్ల, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రొంపిచర్లలో నిర్వహించిన కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రూ.15 వేల ఖరీదు చేసే ట్యాబ్‌తో పాటు మరో రూ.15 వేల ఖరీదు చేసే బైజూస్ సంస్థ అందించే ఉత్తమ మెటీరియల్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మౌలిక వసతులు ప్రైవేట్ విద్యాసంస్థలను మించి ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులను కేవలం చదువుకునేందుకు అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, ఉచితంగా యూనిఫాం, పుస్తకాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం ఐఐటి, మెడిసిన్ వంటి పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా విద్యార్థులకు మెటీరియల్‌ను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాన్ని, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరం

**నకరికల్లు, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని చేజర్ల గ్రామంలో హెల్ప్ ఫౌండేషన్, కామాక్షి ఐ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. గ్రామ పెద్దలు అట్లూరి కృష్ణవేణి - వెంకటరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ప్రస్తుత కాలంలో చిన్న పెద్ద తేడా లేకుండా కంటి సమస్యలు అందరిని బాధిస్తున్నాయన్నారు. వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు డాక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ కళ్ళు సున్నితమైనవన్నారు. పొడిబారడం, ఎరుపు ఎక్కడం, దురదలు, మంట అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. క్యారెట్, కోడిగుడ్డు, బొప్పాయి, ఆకుకూరలు ప్రతి రోజు ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కందుకూరు మృతులకు డాక్టర్ అరవింద్‌బాబు సంతాపం

**నరసరావుపేటటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కందుకూరు పర్యటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సంతాపం తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘటన చాలా బాధాకరమన్నారు. కార్యకర్తలను కోల్పోవడం విచారకరమన్నారు. చంద్రబాబు పర్యటనలో అపశృతి చోటు చేసుకోవడం పార్టీ వర్గాలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. అధికారులు సరైన ఏర్పాట్లు చేయలేదన్నారు. కార్యకర్తల త్యాగాలు మరువబోమన్నారు. పూర్తిగా వారికి అండగా ఉంటామన్నారు. కార్యకర్తలు చనిపోయి బాధలో ఉంటే అధికారపార్టీ వారు శవాలతో రాజకీయాలు చేస్తున్నారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏపిఆర్ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**విజయపురిసౌత్, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ ఏపిఆర్ జూనియర్ కళాశాలలో 1985-1987కు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆదాయపు పన్ను కమిషనర్ కె.రవికిరణ్, కలెక్టర్ సెక్రటరీ సుందర్‌మోహన్, ఐఆర్ఎస్ మధుసూదన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. చదువుకునే రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. కళాశాలలో సమస్యలు, మౌలిక వసతుల గురించి ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులు, రంగాచారి తెలియజేశారు. విద్యార్థులు కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, రామలక్ష్మారెడ్డి, సతీష్‌కుమార్, దక్షిణామూర్తి, సత్యప్రసాద్, మురళీధర్‌వర్మ, సతీష్, మోహన్ పాల్గొన్నారు.



## శరవేగంగా నాగార్జునకొండ మ్యూజియం అభివృద్ధి

**విజయపురిసౌత్, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** శరవేగంగా నాగార్జునకొండ మ్యూజియాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు పురావస్తుశాఖ డైరెక్టర్ జనరల్ నవరత్నకుమార్ పాఠక్ అన్నారు. గురువారం మ్యూజియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో కొండకు వచ్చే పర్యాటకులను దృష్టిలో ఉంచుకొని సౌకర్యాలను మెరుగుపరుస్తామన్నారు. పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు గోపినాథ్ జైన్, జంపని కమల్‌హాసన్, యు.వెంకటయ్య, విశృత్‌గౌడ్, ఒట్టికొండ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, కృపావరం, మల్లయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా లయోలా స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**గుంటూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** తమ పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థులు వివిధ హోదాల్లో ఉన్నతస్థానాలకు చేరుకోవడం ఆనందంగా ఉందని లయోలా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ బి.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల 15వ వార్షిక కలయిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ అత్యున్నత ప్రమాణాలతో విద్యాబోధన చేస్తున్న లయోలా పబ్లిక్ స్కూల్లో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడి తమ మాతృభూమికి తమవంతుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వివిధ వ్యాపారాలు, వృత్తుల్లో స్థిరపడిన తాము తమ స్నేహితులతో ఏడాదికోసారి ఆత్మీయంగా కలుసుకోవడం మరపురాని అనుభూతి అన్నారు. ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో పనిచేసిన విశ్రాంత సిబ్బందిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మారావు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు జి.వి.ఎస్.ఆర్.కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు దేసు రమేష్, కార్యదర్శి తదికమళ్ళ మరియప్రసాద్, అడపా కొండలరావు, మణిపాల్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ కంటిపూడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## రక్తహీనత ఉన్న గర్భవతులను, బాలింతలను దత్తత తీసుకోవాలి

**పెదనందిపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** రక్తహీనతగల గర్భవతులు తల్లులను దత్తత గురించి పెదనందిపాడు మండల స్థాయిలో బుధవారం అవగాహన కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.మనోరంజని మాట్లాడుతూ రక్తహీనత వలన కడుపులో బిడ్డ సరిగా ఎదుగుదల ఉండదు కాబట్టి గర్భవతులకు కావలసిన పద్ధతిలో మన దగ్గర మూడో నెలలో పేరు నమోదు చేయించుకుంటారు. తర్వాత మన దగ్గర ఒకపూట భోజనం చేస్తారు హెచ్‌బి పెరిగే విధంగా చూడాలి. హెచ్‌బి పెరిగితే ప్రెగ్నెంట్ టైమ్‌లో ఏ విధమైన ఇబ్బందులు ఉండవు, హెచ్‌బి 13గ్రాములు ఉంటేనే గర్భవతి శరీరానికి మంచిది తల్లిపాడు రెండు సంవత్సరాలు ఇచ్చే విధంగా చూడాలి. మునగాకు, మెంతికూర వాడడం వలన రక్తహీనత లేకుండా ఎన్నో రోగాలు నయం చేసే లక్షణాలు ఉందన్నారు. రక్తహీనత ఉన్న గర్భవతులు, బాలింతలను దత్తత తీసుకొని ఆహారశైలిని మెరుగుపరిచి సాధారణ స్థితి 14గ్రాముల రక్తం ఉండేటట్లు రోజువారి పర్యవేక్షణలో భాగంగా గృహాలను దర్శించాలని హెల్త్ చెకప్ చేయించాల న్నారు. లోపోషణ పిల్లలను అండర్ వెయిట్, వేస్టేడ్, స్టంటేడ్ పిల్లలను సాధారణ స్థితికి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. న్యూఇయర్ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాతదేవి, సూపర్‌వైజర్ జరీనా, భారతి, రాజ్యలక్ష్మి, వెంకటరత్నం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రోన్ టెక్నాలజీ సేవలు ప్రశంసనీయం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణ ప్రజారోగ్యం భూతల విభిన్న స్థితులు, దేశరక్షణ వరకు డ్రోన్ టెక్నాలజీ చేస్తున్న అమూల్యసేవలు ప్రశంసనీయంగా ఉన్నాయని సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రారంభం కావాల్సిన డ్రోన్ టెక్నాలజీ సేవలను భారతదేశంలో తొలిసారిగా సమర్థవంతంగా వినియోగించటం హర్షదాయకమని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. మానవరహిత వైమానిక నిఘా వాహనం నాటి కరోనా మహమ్మారి కాలంలో మంచివరంగా వాడబడిందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది. ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రారంభించిన స్వమిత్ర యోజన ద్వారా ప్రపంచంలో అతిపెద్ద డ్రోన్ ఆధార ప్రాజెక్టు చేపట్టటం జరిగిందని, రాబోయే రోజుల్లో డ్రోన్ టెక్నాలజీ మరింత మేలైనా సేవలను అందించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఐడిబిఐ బ్యాంక్ రిటైల్ అమృత్ మహోత్సవ్

**గుంటూరు విద్య, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** ఐడిబిఐ బ్యాంక్ తమ వడ్డీ రేట్లను డిపాజిట్లపై వృద్ధి చేసింది. రిటైల్ అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఇప్పుడు కేవలం 700రోజుల డిపాజిట్లపై 7.60శాతం వడ్డీరేటు అందిస్తుంది. డిసెంబర్ 26నుంచి పరిమిత కాలం పాటు ఈ ఆఫర్ వర్తిస్తుందని బ్యాంక్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ముగిసిన నెక్స్‌జెన్ "యూత్ ఫెస్ట్ నెక్ససి"

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని గోరంట్ల నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో మూడు రోజులుగా జరుగుతున్న యువజనోత్సవాలు మూడోరోజు ముగింపు సందర్భంగా ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ డ్రామా, జానపద నృత్య పోటీలు ఆహ్లాదపరిచాయి. 11వ తరగతి విద్యార్థి ధనుష్ "ట్రావెలింగ్ విత్ లవ్" మరోక విద్యార్థిని భావనమైత్రి "షేపింగ్ అవర్ సెల్ఫ్" అంశాలపై చక్కటి ప్రసంగం అతిధులను, తల్లిదండ్రులను అబ్బురపరిచింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టాప్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ లత థామస్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో చదివే విద్యార్థుల్లో వైజ్ఞానిక సాంస్కృతిక అంశాల్లో యూత్ ఫెస్టివ్ కార్యక్రమాల ద్వారా మనోవికాసం కలుగుతుందని చెప్పారు. ముఖ్యఅతిథితోపాటు డైరెక్టర్లు కోగంటి శ్రీకాంత్ బాబు, డాక్టర్ శ్రీవిద్య, కొలసాని శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సుధీర్‌కృష్ణన్ చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందజేశారు.



## అణచబడిన వర్గాల చైతన్య సదస్సు

**గుంటూరు విద్య, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** మీడియా, మాఫియాతో పనిలేని ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జనం పార్టీ రూపొందుతుందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తెనాలి రవిబాబు తెలిపారు. గురువారం ఆంధ్రక్రైస్త కళాశాల ఉల్ఫ్‌హాస్టల్ లో అణచబడిన వర్గాల రాజకీయ చైతన్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో రవిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ధనబలం కలిగిన కార్పొరేట్ వ్యవస్థలు సమకాలీన రాజకీయ వ్యవస్థలను శాసిస్తున్నాయని ఆరోపించారు. జనం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంబం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఎసీస్, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఇతర పనులకు కేటాయించి ఆయా వర్గాల ప్రజలకు వైసీపి ప్రభుత్వం అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. పల్నాడు జిల్లా అధ్యక్షుడు చింతపల్లి రాజు, సత్తెనపల్లి అధ్యక్షుడు మురికిపూడి బాజీ, నేలటూరి కోటమ్మ, దిగుమర్తి కరుణమ్మ, కొమ్ము రమణ, కాళహస్తి యేసు, సామ్రాజ్యం నీలాంబరం, ఈగ రాధాకృష్ణ, న్యాయవాది అమర్తలూరి వెంకటేశ్వరరావు, కంభం పాల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలి

**కారంపూడి, డిసెంబరు 29 ప్రభాతవార్తః** పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం కారంపూడిలోని శ్రీనిధి ఫ్యామిలి రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గడపను తడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, మిగిలిన గ్రామాల్లో కూడా పూర్తి చేసి పార్టీ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసేలా కృషి చేయాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు. గడిచిన మూడున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించిన ఘనత వైసీపీదేనన్నారు. శ్రీనిధి ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యంతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, బొమ్మిన అల్లయ్య, అల్లు వెంకటేశ్వరరెడ్డి, దారెడ్డి ప్రభాకరరెడ్డి, సైదారెడ్డి, చెన్నారెడ్డి, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, నాగిరెడ్డి ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వరిగ పంట సాగుతో అధిక దిగుబడులు

### 125 ఎకరాల్లో సాగు

**కారంపూడి, డిసెంబరు 29 ప్రభాతవార్తః** వరిగపంట సాగుతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లువెత్తుతోంది. మండలంలో 125 ఎకరాల్లో వరిగ పంటను రైతులు సాగు చేశారు. వర్షాభావ పరిస్థితులు కావడంతో వరిగపంటపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే మండలంలోని చిన కొదమగుండ్లలో 20 ఎకరాలు, పేటసన్నిగండ్లలో 78 ఎకరాలు, ఒప్పిచర్లలో 15 ఎకరాలు, నరమాలపాడులో 15 ఎకరాలు వరిగ పంట సాగులో ఉంది. ఎకరాకు రూ. 15 వేలు పెట్టుబడులు పెట్టిన రైతులకు 10 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన పంటకు రూ. 3500 నుంచి రూ. 4 వేల వరకు గిట్టుబాటు ధర కూడా ఉండడంతో రైతులు వరిగసాగుకు సన్నద్ధమయ్యారు. ముందస్తుగా వేసిన పత్తిపంట పూర్తి కావడంతో రెండో పంటగా వరిగను సాగు చేస్తున్నారు. ఈ యేడాది వర్షాలు సానుకూలంగా ఉండడం, సాగర్ కుడి కాలువ నీరు సమృద్ధిగా ఉండడంతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివెత్తింది.



**ఏవో బత్తుల యలమందారెడ్డి**

వరిగపంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వం ఈ యేడాది ఎలాంటి సబ్సిడీలు ప్రకటించలేదని ఏవో యలమందారెడ్డి విలేకరులకు తెలిపారు. 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించి యంత్రాలు కూడా ప్రభుత్వమే అందించనున్నట్లు చెప్పారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం

**మాచర్ల, డిసెంబరు 29 ప్రభాతవార్తః** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తోందని యాపిల్ ఐఐటీ విద్యా సంస్థల చైర్మన్ వేముల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వాల్ పోస్టర్ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. పేద విద్యార్థుల కోసం మాచర్ల పట్టణంలో ఎస్ఎఫ్ఐ నేతలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. త్వరలోనే ఎంసెట్, పాలీసెట్, ఏపీఆర్‌జేసీపై అవగాహన కల్పించనున్నారని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.



## వరికపూడిశెలపై ప్రభుత్వాలు మోసం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు యాదవ్

**మాచర్ల, డిసెంబరు 29 ప్రభాతవార్తః** వెల్దుర్తి మండలంలో వరికిపూడిశెల నిర్మాణంపై టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుమ్మడి కోటేశ్వరరావు యాదవ్ ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం వరికపూడిశెల నిర్మాణానికి రూ. 400 కేటాయించామని చెప్పిందని, ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం రూ. 1600 కోట్లు మంజూరు చేశామని చెబుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం కేంద్ర అటవీ, పర్యాటక శాఖా మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి రాష్ట్రంలోని పలు పథకాలకు అటవీ శాఖ అనుమతులు కోరారని, అయితే వరికపూడిశెలకు అనుమతులు కోరకపోవడాన్ని బీజేపీ ఖండిస్తుందన్నారు.



## ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మాచర్ల, డిసెంబరు 29 ప్రభాతవార్తః** గ్రామస్తులు ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతల సచివాలయం-1లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని గురువారం సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ సేవా కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల గ్రామ సెక్రటరీ అనంత కోటేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్, డిజిటల్ అసిస్టెంట్ సరస్వతి, గ్రామ రెవెన్యూ అధికారి ప్రవీణ, ఏఎన్ఎం ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక పింఛన్లు తొలగించే దిశగా ప్రభుత్వం

**గురజాల, డిసెంబరు 29 ప్రభాతవార్తః** సామాజిక పింఛన్లు తొలగించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, దీని వల్ల పేద ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కటికం అంకారావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 4 లక్షల పింఛన్లు తొలగించేందుకు ప్రభుత్వ నోటీసులు జారీ చేసిందన్నారు. విద్యుత్ బిల్లులు పెరిగాయనో, ఇంటి విస్తీర్ణం ఎక్కువైందనో పెన్షన్ తొలగించడం విచిత్రంగా ఉందన్నారు. పెన్షన్ రూ. 3 వేలు పెంచుతామని చెప్పి పింఛన్లు తొలగించడం దారుణమన్నారు. మూడేళ్లుగా అర్హులైన వారు ఇప్పుడు అనర్హులు ఎలా అయ్యారో తెలపాలన్నారు. పెన్షన్ లబ్ధిదారుల సంఖ్యను తగ్గించే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. లేకుంటే రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఆయన వెంట దూదేకుల ఖాసీం సైదా, వెంకట్, తేజ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పెన్షనర్స్ డే

**గురజాల, డిసెంబరు 29:** మాచర్ల పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో గురువారం పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ వృద్ధులు, పెన్షనర్లు ఈ సమాజం సరైన మార్గంలో ప్రయాణించడానికి ఎంతో ఉపయుక్తమన్నారు. వారి అనుభవాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీవో రామునాయక్, ఆదెయ్య, మర్రెడ్డి, గాలీబు, చంద్రయ్య, శ్రీనివాసరావు, రాయప్పరెడ్డి, రామారావు, వెంకటేశ్వరరావు, హరినాథ్‌బాబా, దానం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తొక్కిసలాటలో మరణించిన టిడిపి కార్యకర్తలకు ఘననివాళి

### మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్29, ప్రభాతవార్త:** కందుకూరులో బుధవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలోదురదృష్టవశాత్తు మృతిచెందిన టిడిపి కార్యకర్తలకు మాజీమంత్రి ప్రత్తిపాటి నివాళులు అర్పించి సంతాపం తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఇటువంటి సంఘటన జరగటం చాలా దురదృష్టకరమన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను తెలుగుదేశం పార్టీ అన్నివిధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.



## జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ విధానలు అన్ని బూటకపు విధానాలు

### : మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు

**నాదెండ్ల, డిసెంబర్29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ విధానలు అన్ని బూటకపు విధానాలు అని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రాత్రి గణపవరంలో "ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు పాల్గొని ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి క్యాలెండర్‌ను వార్డు ప్రజలకు పంపిణీచేశారు. ఇంటింటికి తిరుగుతూ సమస్యలను నమోదుచేసుకొని జగన్మోహన్‌రెడ్డి అసమర్ధ పాలనగురించి తెలియచేశారు. ఈ సందర్భంగా గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు జగన్మోహన్‌రెడ్డిని ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని చూస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువులపై కొన్నింటిపై 30శాతం దాకా, మరికొన్నింటిపై 200శాతం దాక పెంచారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో5వ వార్డు ఇన్‌చార్జి షేక్ హుస్సేన్, గాజుల సైదులు, అట్లూరి అనీల్, షేక్‌జాన్ సైదులు, షేక్ శ్రీను, షేక్ ఇమాంస తదితరులు పాల్గొన్నారు.



## పోరుబాట పట్టిన మురికిపూడి గ్రామ దళితరైతులు

### - మైనింగ్ గ్రానైట్ రద్దుచేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం

**చిలకలూరిపేట, డిసెంబర్29, ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి గ్రామ దళిత రైతులు పోరుబాట పట్టారు. గ్రామంలో అసైన్డ్‌భూమి తాలూకు మైనింగ్ గ్రానైట్ రద్దుచేయాలని రైతులు జిల్లాకలెక్టర్ లోతేటి శివశంకర్‌ను గురువారం కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక తహసిల్దార్ మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మైనింగ్ గ్రానైట్ క్వారీలను చేసుకోవటానికి స్థానిక ప్రజాప్రతినిధి సిఫారసుతో కడప ఎంపి అవినాష్‌రెడ్డి మామ గారైన ప్రతాప్ రెడ్డి గారికి హడావుడిగా మైనింగ్ గ్రానైట్ క్వారీలకు అనుమతులు ఇచ్చారన్నారు. గ్రామంలో ఆరుమళ్ల వెంకటశివ, దాసరి హనుమంతురావు, ఉసర్తి రాంబాబు, మైనింగ్ మాఫియాకు సహకరించారన్నారు. వీరినుండి మాకు ప్రాణహాని ఉందనికూడా వారు తెలిపారు. మాభూములు మాకు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరినట్లు వారు తెలిపారు. భూములు అప్పగించని పక్షంలో జాతీయస్థాయిలో పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎంజిల్లా అధ్యక్షులు రామకృష్ణ, మస్తాన్, మురికిపూడి గ్రామ దళిత రైతులు జమ్మలమడక శివకృష్ణ, పున్నారావు, ఆనంద్‌బాబు, రంజిత్‌కుమార్, వినోద్, దావీదు, ఏసుపాదం, అంజిబాబు, ముత్యాలు రత్నరాజు, పోలయ్య, రవ్వలకొండ తదితరులు పాల్గొని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.



## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

**చిలకలూరిపేట, డిసెంబర్27, ప్రభాతవార్త:** మండలంలోని పసుమర్రు గ్రామంలో మద్దికామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని బైజూస్ కంటెంట్‌తో ఉండే ట్యాబ్‌లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ట్యాబ్‌లు పంపిణీచేసినట్లు తెలిపారు. బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లవల్ల విద్యార్థులలో పోటీ పరీక్షలను ఎదుర్కొనే సామర్థ్యం వస్తుందని, ఉన్నతమైన చదువు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మెంబర్ కె సుధారాణి, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, 16వ వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, కె లక్ష్మీ, వెంకటసుబ్బయ , గద్దె హరిబాబు, తన్నీరు నాగవర్ధని, షేక్ మౌలాలి పాల్గొన్నారు.



## బొప్పూడి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ట్యాబ్‌లు పంపిణీ

**చిలకలూరిపేట, డిసెంబర్29, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామంలో పూసల వెంకటసుబ్బయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎంపిపి దేవినేని శంకర్రావు, గ్రామ సర్పంచ్ అప్పాపురం రమేష్‌బాబుల చేతులమీదుగా గురువారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతమైన విద్య పేద విద్యార్థులకు అందివ్వడమే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యావ్యవస్థలో అనేకమార్పులు తీసుకువచ్చిందని, నాడూ, నేడు, విద్యా దీవెన, వసతిదీవెన, అమ్మఒడి, గోరుముద్ద తదితర సంక్షేమ పథకాల ద్వారా పేదవిద్యార్థులకు ఉన్నతమైన విద్య అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటి అధ్యక్షుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్29, ప్రభాతవార్త:** పల్నాడుజిల్లా టెన్నిస్‌బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పురుషోత్తమ పట్నంలోని ఎస్‌పిటిఆర్‌కెయం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 8 టీంలు పాల్గొనడం జరిగిందని, మొదటి బహుమతి, పిడుగురాళ్ల, రెండవ బహుమతి చిలకలూరిపేట, మూడవ బహుమతి పురుషోత్తమపట్నం మరియు గణపవరం విద్యార్థులు గెలుచుకున్నారని ఎపిటిబిసిఎ సభ్యులు తెలిపారు. పోటీలలో గెలిచిన విద్యార్థులు జనవరి 10,11,12 తేదీలలో ఏలూరు జిల్లా చింతలపూడిలో జరిగే సీనియర్స్ ఓపెన్ కేటగిరి సంబందించి రాష్ట్రస్థాయి పోటీలలో పల్నాడుజిల్లా నుంచి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిటిబిసిఎ జనరల్ సెక్రటరి పికె రావు, సంయుక్త కార్యదర్శి సాంబశివరావు. ఎపిటిబిసిఎ టెక్నికల్ కమిటి మెంబర్ ఎస్‌కె రన్నుహుస్సేన్, సెలక్షన్ కమిటిగా పిఈటి అశోక్, నాగరాజు, మోదరన్ పిఈటి ప్రసన్న, పల్నాడు జిల్లా టెన్నిస్‌బాల్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## కందుకూరు మృతులకు శ్రీనివాసరావు సంతాపం

**గురజాల, డిసెంబరు 29 ప్రభాతవార్తః**

ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరులో జరిగిన టీడీపీ బహిరంగ సభలో చోటుచేసుకున్న దుర్ఘటనలో మృతిచెందిన 8 మందికి, గాయపడిన వారికి చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేర్ చింతలపూడి శ్రీనివాసరావు తన సంతాపం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని ఆయన ప్రార్థించారు.

